మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు..



## రూ.17.87 లక్షల ఆదాయం

**చిన్నచింతకుంట,డిసెంబరు 14 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చి భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేణా స్వామివారి హుండీలో వేసిన నగదును గురువారం స్వామివారి ప్రధానాలయంలో లెక్కించారు. ఆలయ ఓ మదనేశ్వర్‌రెడ్డి, సిఎఫ్ఓ రఘునాథ్, దేవస్థానం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో హుండీని లెక్కించగా రూ. 17 లక్షల 87 వేల 463 ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. మొదటి హుండీ రూ. 20 లక్షల 69 వేల 89, రెండవ హుండీ రూ. 20 లక్షల 47 వేల 855 ఆదాయం రాగా మూడవ హుండీ రూ. 17 లక్షల 87 వేల 463 ఆదాయం వచ్చింది. మూడు హుండీల ద్వారా రూ. 66 లక్షల 05 వేల 173 ఆదాయం రావడం జరిగింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో మాజీ దేవస్థానం ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# మొదటిరోజే మాట తప్పారు..

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేయాలి**

**ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా**

**ఎవరు అధైర్యపడొద్దు:మాజీ ఎమ్మెల్యే చర్లకోల్ల లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త :** ప్రజాతీర్పును గౌరవిస్తూ జడ్చర్ల ప్రజలకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, ఎవరు కూడా అధైర్యపడవద్దని మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి భరోసానిచ్చారు. జడ్చర్లలో మాజీ మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రతిపక్ష పాత్రలో సమర్థవంతంగా ప్రభుత్వ తీరును ఎండగడతామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారని కొన్ని హామీలను మొదటిరోజు అమలు చేస్తామని కూడా చెప్పారని గుర్తు చేశారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించమని, తాము అమలు చేసిన పథకాలను ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మొదటిరోజే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు చేయలేదన్నారు. రైతుబంధు కూడా ఎకరాకు 15 వేలు ఇస్తామని మళ్లీ మాట తప్పారని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు కాబట్టి, వాళ్లకు కొంత సమయం ఇవ్వాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణ అప్పులు ఆస్తులకు సంబంధించి వారికి,అన్ని విషయాలు తెలిసిన తర్వాతే అలివికాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం రిలీజ్ చేస్తామని అప్పుల రాష్ట్రంగా మారిందని చెప్పడం సరికాదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనే కాకుండా చెప్పని అంశాలను కూడా అమలు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేర్చాలని చెప్పారు కాంగ్రెస్ పార్టీ చెప్పిన వాగ్దానాలను హామీలను అమలు చేయాలని లేకపోతే టిఆర్ఎస్ పార్టీ తన బలమైన ప్రతిపక్ష పాత్రపోషిస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే స్వగృహానికి వందలాది మంది కార్యకర్తలు, నాయకులు చేరుకొని జై లక్ష్మారెడ్డి, లక్ష్మారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా డబ్బులు

# అడిగితే ఇవ్వద్దు:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎవరైనా పనులు చేయడానికి డబ్బులు అడిగితే ఇవ్వరాదని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ప్రజలకు పని చేసేందుకే ప్రభుత్వ అధికారులు ఉన్నారని, కార్యాలయాల్లో ఎవరికి నయాపైసా కూడా ఇవ్వరాదని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ అవినీతికి తావు ఇవ్వొద్దని, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు పారదర్శకమైన సేవలను పొందాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నారాయణపేటలోని మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్, రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు లే అవుట్ అప్రూవల్ కోసం వెళ్లిన వారి నుంచి ఆయా కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులతో పాటు జిల్లా అధికారులు సైతం డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఒకవేళ ఆయా కార్యాలయాల్లో పనిచేసే వారు ప్రజల నుంచి డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులు, ఉద్యోగులతో తమ పనులు చేసుకోవాలన్నారు. పనులు చేసేందుకు ఎవరైనా అధికారులు, ఉద్యోగులు డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.



# సమయ పాలన పాటించాలి..

**పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన విసి లక్ష్మీకాంత్ రాథోడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ ఎక్సమినేషన్ బ్రాంచ్ సందర్శించారు.ఫ్లైయింగ్ స్క్వాడ్స్ సమయ పాలన పాటించాలని విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు.పరీక్షల నిర్వహణలో ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ముఖ్య భూమిక వహించాలన్నారు.



**పేపర్‌కోడ్ అస్పష్టత వల్ల ఆలస్యంగా ప్రారంభం...**

పీయూ పరిధిలో గురువారం జరిగిన తృతీయ సంవత్సరం లాంగ్వేజ్ పేపర్స్ వేరు వేరు బ్యాచ్‌లకు వేరు వేరు కోడ్ ఉండడం మూలంగా కొన్ని సెంటర్లలో కన్ఫ్యూషన్‌తో 5నిమిషాలు ఆలస్యంగా ప్రారంభం అయ్యాయి. తక్షణమే అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.శాంతిప్రియతో స్పష్టత తీసుకొని,కొత్త కోడ్‌తో పేపర్స్ ఇచ్చి విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా అదనపు సమయం ఇచ్చి పరీక్ష నిర్వహించారు. డా. సత్యభాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామ్మోహన్, ఆంజనేయులు, నారాయణరెడ్డి, గాలన్న, రవికుమార్ పాల్గొన్నారు.



# పాతపద్ధతిలోనే.. రైతు భరోసా..!

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** రైతుభరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయంగా ఎకరాకు ఏడాదికి రూ.15వేలు అందజేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే యాసంగికి మాత్రం పాత పద్ధతిలోనే అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో 11వ విడుతల రైతుబంధు సాయం అందించింది. ఈక్రమంలో తాజాగా కాంగ్రెస్ ఏర్పడ్డాక రైతుబంధు పథకాన్ని రైతు భరోసాపేరుతో మార్పు చేసిన సంగతి తెలిసిందే. తొలిసాయంగా రైతు భరోసా కింద నిధులును విడుదల చేసింది. బుధవారం రాత్రి నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతున్నాయి. ఇందులో భాగగా మహబూబ్‌నగర్ జిల్లాలో 2,39,123 మంది రైతులకు పెట్టుసాయం కింద రూ.231.07 కోట్లు ఖాతాల్లో జమ కానున్నాయి.

**పెట్టుబడి సాయం ఇలా..**

సీఎం రేవంత్ రెడ్డి రైతుభరోసా సాయం వెంటనే విడుదల చేయాలని అధికార యంత్రాగానికి ఆదేశాలు జారీచేయడంతో అన్న దాతలకు మరో దఫా పెట్టుబడి కష్టాలు తప్పాయని చెప్పవచ్చు. ఎరువులు, విత్తనాల కోసం దళారులను, సేట్లను ఆశ్రయించొద్దనే ఉద్దేశంతో పంట పెట్టుబడి సాయం అందిస్తూ అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిస్తూ రైతుబంధువుడిగా నిలిచారు సీఎ రేవంత్‌రెడ్డి. అయితే ఎకరాకు రైతుబంధు సాయం కింద రూ.15వేలు అందజేయనున్నట్లు కాంగ్రెస్ ఆరుగ్యారంటీల్లో పొందుపర్చడం జరగింది. అయితే అందుకు సంబంధించి విధి విధానాలు రూపొందించడానికి కొంత సమయం పట్టనున్నది. ఈక్రమంలో రైతులకు పంట సాయం ఇబ్బంది కలుగొద్దని పాత పద్ధతిలోనే వెంటనే నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. ఈక్రమంలో బుధవారం నుంచి రైతుల ఖాతాల్లో వారి పట్టాపాస్ బుక్‌లో ఉన్న పొలం ఆధారంగా గతంలో ఏ విధంగా అయితే డబ్బులు జమ అయ్యాయో అదే తరహాలో అంతే మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

- ఉమ్మడి జిల్లాలో 11.25లక్షల మంది రైతులు..
- మహబూబ్‌నగర్‌లో 2,39,123మంది అన్నదాతలు
- జిల్లాకు విడుదలైన రూ.231.07కోట్ల సాయం
- రెండ్రోజులు రూ.12.86కోట్లు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న కర్షకులు

**మహబూబ్‌నగర్‌జిల్లాలో..** మహబూబ్‌నగర్ జిల్లాకు 231.07కోట్లు విడుదల కాగా మొదటి రోజు 22వేల279 మంది రైతుల ఖాతాల్లో రూ.5.83కోట్లు జమ అయ్యాయి.రెండో రోజు గురువారం 25,577మంది రైతుల ఖాతాల్లో 7.03కోట్లు జమఅయ్యాయి. మొదట చిన్నకారు, సన్నకారు రైతులకు పెట్టుబడి సాయం అందనున్నది.

**గత యాసంగి(2023)లో ఉమ్మడి జిల్లా రైతుబంధు వివరాలు..**

| జిల్లా | రైతులు | సాయం(రూ.కోట్లలో) |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 2,39,123 | 230.85 |
| నాగర్‌కర్నూల్ | 3,54,654 | 377.47 |
| నారాయణపేట | 1,82,409 | 231.06 |
| వనపర్తి | 1,79,912 | 184.72 |
| జోగులాంబ గద్వాల | 1,73,826 | 232.06 |

విడుదల వారీగా మిగతా రైతులకు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు డీఏవో వెంకటేశ్ తెలిపారు. అయితే గత వానాకాలంలో జిల్లాలో 2,17,267మంది ఖాతాల్లో 221.43కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అయితే ఈ ఆరు నెలల్లో యాసంగి సీజన్‌కు 2,39,123 మంది రైతులను రైతుభరోసాకు అర్హులుగా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది.

**ఎకరా నుంచి ఆ పైకి..**



మహబూబ్‌నగర్ జిల్లాలో యాసంగికి సంబంధించి 2,39,123 మంది రైతులకు 230.85కోట్ల సాయం విడుదల అయింది. బుధవారం 22,279 మంది రైతులకు 5.83కోట్లు, గురువారం 25577మంది రైతులకు 7.03కోట్ల సాయం ఖాతాల్లో జమ అయ్యింది. విడుతల వారీగా అందరికీ సాయం అందుతుంది. మొదట ఎకరా లోపు రైతులకు తదనంతరం రోజువారీగా రెండు ఎకరాలు, మూడు ఎకరాలు అలా జమ అవుతూనే ఉంటుంది. ప్రతి ఒక్కరికీ రైతుభరోసా సాయం అందుతుంది. నూతనంగా పాస్‌బుక్కు పొందిన రైతులు మాత్రమే వివరాలు అందజేసి ప్రభుత్వ పంట పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– వెంకటేశ్, జిల్లా వ్యవసాయ అధికారి, మహబూబ్‌నగర్

**పంట సాయంతో రైతులకు భరోసా..**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుభరోసా పేరుతో పంట పెట్టుబడి సాయం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఎకరాకు రూ.15వేలు అందజేస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వం నూతనంగా ఏర్పడడంతో ఈసారి మాత్రం పాత పద్ధతిలోనే పంటసాయం అందిస్తున్నారు. నాకు మరికల్ గ్రామంలో రెండున్నర ఎకరాల పొలం ఉన్నది. ఈసారి పండుమిర్చి, కూరగాయలు సాగు చేశాను. వరి పంట కూడా వేశాను.

– మరికంటి శ్యాంసుందర్‌రెడ్డి, రైతు, మరికల్

# నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలి..

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్టు తయారు చేసి కోర్టులో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం సహాయం కోసం వచ్చే వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయంస్థానం ద్వారా తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పట్టణాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందుబాటులో తీసుకురావాలని సూచించారు. జిల్లాలో సిసి కెమెరాలను మరింత పెంచేందుకు వాటిగురించి ప్రజలకు అగాహన కల్పించి, సిసి కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో సిసి కెమెరాలను మరింత పెంచేందుకు వాటిని గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సిసి కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై పూర్తిస్థాయి నిఘా ఉంచి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 30వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున బాధితులు తమ కేసులను పరిష్కరించుకునేందుకు మంచి అవకాశం అని వారు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిఐలు రవిబాబు, జనార్ధన్, రామ్‌లాల్, రాజేందర్, డిసిఆర్‌బి ఎస్సై సునిత పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

## ఊట్కూర్, పేట, కొడంగల్

# ఎత్తిపోతల పూర్తిచేస్తాం..

**సాగునీటి అధికారులతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భేటీ**



సాగునీటి అధికారులతో భేటీ అయిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,డిసెంబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాకే తలమానికంగా మారిన ఊట్కూర్, పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంను పూర్తిచేసి జిల్లాకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. హైదరాబాద్‌లోని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, మధుసూదన్‌రెడ్డిలతో కలిసి వాకిటి శ్రీహరి కలుసుకున్నారు. వీలైనంత త్వరగా 69 జిఓలో భాగంగా ఊట్కూర్ పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎత్తిపోతల పథకం హామీ ఇచ్చామని, సీఎం రేవంత్‌రెడ్డి సైతం ప్రాజెక్టు అమలుకు పూర్తిగా సానుకూలంగా ఉన్నారని తెలిపారు. 69 జిఓతో మూడు నియోజకవర్గాల పరిధిలో సాగునీటి కొరత తీరుతుందని అన్నారు. త్వరలోనే పేట, కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, రైతులను ఆదుకుంటామని చెప్పారు.

## లేఅవుట్ అనుమతులు అధికారులు

# పారదర్శకంగా మంజూరు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**



లే అవుట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** పేట మున్సిపాలిటీ పరిధిలోని లే అవుట్లను అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ గురువారం తనిఖీచేశారు.ఈసందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ అనుమతి కొరకు దరఖాస్తుచేసుకునేవారు ఏ అధికారికి ఎలాంటి లంచం ఇవ్వకూడదన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి మంజూరు చేయాలన్నారు.

# పర్యవేక్షణ నిరంతరం జరగాలి..

**జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ పాల్గొన్నారు. ఉదయం జడ్చర్ల, మేడ్చల్, బాలానగర్, రాజాపూర్ – మిగతా3లో..



మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

# అట్టహాసంగా ప్రారంభమైన గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థుల జోనల్ క్రీడలు



జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్



టాస్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

**-ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత...**
**-క్రీడా జ్యోతిని వెలిగించి జోనల్ క్రీడలను ప్రారంభించిన కలెక్టర్**
**-క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ క్రీడలు ఆడిన కలెక్టర్, మున్సిపల్ చైర్మన్**

**అచ్చంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థుల అండర్-14, అండర్-17 జోనల్ స్థాయి క్రీడా పోటీలను అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హజరైన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడా పతాకావిష్కరణతో జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.అంతకు ముందు నల్గొండ, సూర్యపేట, యాదాద్రి, మహబూబ్‌నగర్, జోగులాంబ, గద్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల నుంచి వచ్చిన 1657 మంది గురుకుల క్రీడాకారులు అధికారులకు,మార్చ్‌ఫాస్ట్ చేసి అధికారులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి, పోటీల ప్రారంభానికి ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్తులో రాణిస్తారని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ అచ్చంపేట మూడోసారి జోనల్ క్రీడలకు అతిథ్యమిస్తుందని, అందుకు కృషి చేస్తున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులను ఆయన అభినందించారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీ పడేలా ఉపాధ్యాయులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. 7 జిల్లాల నుంచి వచ్చిన బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో ఆడి విజయం సాధించాలన్నారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తాను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని, క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని చెప్పారు. విద్యార్థుల్లోని గ్రామీణ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను బయటకు తీసేందుకు జోనల్ స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రింగ్‌బాల్, అథ్లెటిక్స్, ఇండోర్, బాస్కెట్ బాల్ పోటీలు ఎంతో ఉపయోపగపడుతాయన్నారు.

ప్రతి విద్యార్థి జోనల్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని అకాంక్షించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు క్రీడా పోటీలు కొనసాగుతాయని గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి తెలిపారు. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు భద్రాచలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు హజరు కానున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, అచ్చంపేట ఆర్డీఓ గోపిరామ్, డీటీడబ్ల్యూలు కమలా కర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శంకర్, లక్ష్మారెడ్డి, బాలకృష్ణ, ఎంఈఓ రామారావు, సీఐ అనుదీప్, ఆయా జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశా లల ప్రధా నోపాధ్యాయులు ఏటీడబ్ల్యూలు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## శ్రీ భూతనాథ అన్నదాన అయ్యప్ప క్షేత్రాన్ని సందర్శన...



**కొత్తకోట,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివ సేన రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాటా్లడుతూ నేషనల్ హైవే పైన కార్తీకమాసం మొదటి రోజు నుండి మకర జ్యోతి వరకు ప్రతిరోజు నిత్య అన్నదానం అయ్యప్ప భక్తులకు అందిస్తున్నందుకు దాతలకు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ధూపం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రం నుండి పాదయాత్ర పోయే అయ్యప్ప స్వాములకు వినతి కల్పించడంతోపాటు అన్నదాన (బిక్ష) అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నదాన క్షేత్రాన్ని సందర్శించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జంగం నటరాజ్ స్వామి. మాజీ సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లింగేశ్వర్. కోశాధికారి గంగాధర్ శెట్టి. విశ్వనాథం వెంకటరమణ. రవి రెడ్డి. సాయి తేజ. గుంత మణిదీప్. గుంత కళ్యాణ్. దంతనూరు రాజశేఖర్. సీసీ కెమెర రాజ వర్ధన్ రెడ్డి, భాస్కర్ అయ్యప్ప స్వాములు, గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ జాతరలో వృషభ రాజుల బల ప్రదర్శనను మేమే నిర్వహిస్తాం..

**కాదు కాదు మేమే నిర్వహిస్తాం..కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్..**

**మల్దకల్ డిసెంబర్ 14, ప్రభాతవార్త:** శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప) స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ప్రతి ఏటా వృషభ రాజుల బల ప్రదర్శనను నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయితే మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈసారి మేమే వృషభ రాజుల బల ప్రదర్శనను నిర్వహిస్తామంటున్నారు. కానీ ఇక్కడ గద్వాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలవటంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులుమాత్రం ఇక్కడ మా పార్టీ వారు ఉన్నారు. గ్రామ సర్పంచు ను కాదని కాంగ్రెస్ వాళ్లు ఎలా నిర్వహిస్తారు. కాబట్టి మేమే నిర్వహిస్తామన్నారు. వృషభ రాజుల బల ప్రదర్శనలో కాంగ్రెస్ ప్రదర్శనలో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ ఎవరు నెగ్గుతారో వెచిచూడాలి.

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి



**వనపర్తి,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంకు తరలివచ్చిన చిమనగుటపల్లి, తదితర గ్రామ కార్యకర్తలకు మాజి. మంత్రి. నిరంజన్ రెడ్డి పార్టీ బలోపేతం గూర్చి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా పోరాడాలని, పార్టీకి ద్రోహం చేసిన వారిని గుర్తించి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యకర్తల్ని కాపాడుకుంటానని ధైర్యంగా వుండాలని, అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చిరు. వారి వెంట జెడ్పి చైర్మన్. లోక్ నాథ్ రెడ్డి, చైర్మెన్ గట్టు యాదవ్, పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి. శ్రీదర్, మీడియా కన్వీనర్నం దిమల్ల. అశోక్, కోళ్ల. వెంకటేష్, జాత్రు, ఎన్. శ్యామ్. చీర్ల, విష్ణు, పుట్టపాక. మహేష్, చిట్యాల. రాము, నిరంజన్, తోట. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

**మల్దకల్ డిసెంబర్ 14, ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా జడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య నేతృత్వంలో వై. శ్రీనివాసారెడ్డి నాయకత్వంలో బిజ్వారం నుండి గద్వాలకు ప్రయాణించడానికి వీలుగా విద్యార్థులకు మహిళలకు మన నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొరకు బిజ్వారం నుండి గద్వాలకు బస్సు రోజుకు ఉదయం మూడు ట్రిప్పులు సాయంత్రం మూడు ట్రిప్పులు కోసం గద్వాల్ డిపో డిఎంని శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో డిపో డియం ని కలవడం జరిగింది. డిఎం సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతానికి బిజ్వారంకు ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి స్కూల్ పిల్లల పాసుల కొరకు తిరుగుతుంది. ఇంకొక రెండు బస్సు ట్రిప్పులు తిరగడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. ప్రస్తుతం గద్వాల్ డిపోలో బస్సుల కొరత ఉంది. ఈ కార్యక్రమంలో బిజ్వారం గ్రామ ప్రజలందరు పాల్గొనడం జరిగింది.

## పెన్షన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోండి..

**18 ఏండ్ల నుండి 40 ఏండ్ల వారు అర్హులు...**



**కొత్తకోట,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ నుండి బీడీ కార్మికుల దవాఖాన ఆధ్వర్యంలో గురువారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో బీడీ కార్మికులతో దవాఖాన సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ దాన్ పెన్షన్ పథకం ద్వారా 60 సంవత్సరాలు నిండిన వారికి 3 వేలు చొప్పున ప్రతి నెల ప్రభుత్వం అందిస్తుందని సిబ్బంది తెలిపారు. 18 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాల వారు పథకానికి అర్హులు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి నెల 110 రూపాయలు కట్టితే 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఇది అన్ని వర్గాలు వారికి వస్తుందని తెలిపారు. వయస్సును బట్టి ప్రీమియం ఉంటుందని తెలిపారు. అందుకోసం ఆధార్‌కార్డు, బ్యాంక్‌పాస్‌బుక్ అవసరమన్నారు. అదేవిధంగా సామాజిక భద్రత కోసం ఈ శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని కోరారు. కేంద్ర కార్మిక శాఖలో మరెన్నో పథకాలు ఉన్నాయని వాటిని తెలుసుకునేందుకు బీడీల దవాఖానను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సిబ్బంది శాంతమ్మ, భూపాల్ రెడ్డి, లక్ష్మి నాగమ్మ, ఇస్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3359 ధర పలికిన శ్రీరాంగోల్డ్ ధాన్యం

**-రూ.10160 ధర పలికిన కింటాల్ కందులు**

**దేవరకద్ర,డిసెంబరు 14 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు గురువారం రైతులు 36 క్వింటాళ్ళ శ్రీరాంగోల్డ్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాలుకు రూ.3359 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే రైతులు 98 కింటాళ్ల ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.3273 ధర పలికింది. అతి తక్కువగా రూ.3171 ధర పలికింది. అలాగే 37 కింటాళ్ళ ప్యాడిహంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాలుకు రూ.2073 ధర పలికింది. అలాగే అతితక్కువగా 1996 ధర పలికింది. 16 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అతి ఎక్కువగా కింటాల్‌కు రూ.10160 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.9685 ధరపలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## నర్సరీ విత్తనాలను సరైన పద్దతిలో నాటండి : ఎంపీడీవో



**వీపనగండ్ల,డిసెంబర్ 15,ప్రభాతవార్త:**వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని తూముకుంట గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో కథలప్ప పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ విత్తనాలను సరియైన పద్దతిలో నాటాలని అప్పుడే మొక్కగా పెరుగుతుందని సిబ్బందికి సూచించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా విత్తనాలకు, నర్సరీ లోని మొక్కలకు ఉదయం సాయంత్రం రెండు పూటలా క్రమం తప్పకుండా తగినన్ని నీళ్లు పోయాలని సిబ్బందికి తెలియజేశారు. విత్తనాల నాటే విషయంలో మొక్కల పెంపకం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేశారు. మొక్కలను సరైన పద్ధతిలో పెంచితే మానవజాతికి ప్రాణవాయువైన ఆక్సిజన్ ఇస్తుందని అందుకే ప్రజలు కూడా తమ ఇంటి దగ్గర చెట్లను నాటాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వహీద్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశాలతో.. కొండారెడ్డిపల్లి పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ..!

**వంగూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను, విద్యార్థులకు అందుతున్న విద్య, మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి గోవిందరాజులు పాఠశాలలను తనిఖీ చేశారు. కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్య ప్రమాణాలను, వసతులను, కొనసాగుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. 10వ తరగతి పరీక్ష ఫలితాలు మెరుగ్గా రావాలని, ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులకు సూచించారు. మన ఊరు - మన బడి పథకం ద్వారా గ్రామంలోని 2 పాఠశాలల్లో చేపడుతున్న నిర్మాణ పనులను డీఈఓ పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వెంటనే పూర్తి చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామం, సీఎం చదువుకున్న పాఠశాలకు గెజిటెడ్



పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలకు ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్ పోస్టులను వెంటనే భర్తి చేయాలని గ్రామ ఉప సర్పంచ్ వేమారెడ్డి, యువకులు డీఈఓకు వినతి పత్రం అందించారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల



డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న ఉప సర్పంచ్, యువకులు

సంఖ్యను పెంచాలని డీఈఓను సూచించారు. కార్యక్రమంలో వంగూరు మండల ఎంఈఓ శంకర్‌నాయక్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్‌పీసీ ప్రసాద్‌గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## సాయి ఆసుపత్రి నిర్వహకులు యాదాచారికి అరుదైన చికిత్స...

### కిడ్నీ మార్పిడి చేసి ప్రాణాలు కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులు

**వనపర్తి,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** వనపర్తి పట్టణానికి చెందిన శ్రీ సాయి ఆసుపత్రి నిర్వాహకులు యాదాచారి కిడ్నీ సంబంధిత వ్యాదితో బాధపడుతూ బ్లాక్ ఫంగస్ బారిన పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆయనకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు హైదరాబాద్ (మలక్ పేట) యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్ తెలిపారు. గురువారం యశోద ఆసుపత్రి వైద్యులతో పాటు మార్కెటింగ్ సిబ్బంది, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుమారు ఎనిమిది నెలల క్రితం వనపర్తికి చెందిన డాక్టర్. యాదాచారి డయాబెటిస్ తో బాధపడుతూ ఒక కిడ్నీ పాడైపోగా డయాలసిస్ చేసినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో దానిని ట్రాన్స్ ప్లాంట్ చేసేందుకు జీవన్ దాన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి కిడ్నీ మార్పిడి చేశామన్నారు. ఈ తర్వాత మ్యూకోర్మైకోసిస్ ఫంగల్ ఇన్ఫెక్షన్ (బ్లాక్ ఫంగస్)వచ్చి ముక్కు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతూ రోగి 95 శాతం ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఇఎన్టి, శ్వాస సంబంధిత వైద్యుల బృందంతో కలిసి శస్త్ర చికిత్స చేసి రెండు వారాలపాటు మెరుగైన వైద్యం అందించడంతో యాదాచారి బ్రతికి బయటపడ్డాడని, ఇలాంటి జబ్బు బారిన పడిన వారు ఐదు శాతం వరకే బ్రతికే అవకాశం ఉందన్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితికి రోగితోపాటు రోగి బంధువులు కూడా తమ వైద్య బృందానికి సహకరించడం చాలా అరుదు అని ఆయన తెలిపారు. యాదాచారి 61 సంవత్సరాల వయస్సులో కోలుకోవడం చాలా అరుదైనదిగా చెప్పవచ్చని అన్నారు. యశోద ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు చికిత్సలతో పాటు శస్త్ర చికిత్సలు చేస్తామని వివరించారు. జర్నలిస్టులకు జర్నలిస్ట్ హెల్త్ కార్డు ఉంటే 30శాతం వెసులుబాటుతో పరీక్షలు చేస్తామని చెప్పారు. వనపర్తిలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు చేసేందుకు యశోద ఆసుపత్రి వైద్యుల బృందం సిద్దంగా ఉందని, సమయం చెబితే తాము వచ్చి జర్నలిస్ట్ లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ కే. శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ ఇన్చార్జ్ వాసు కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శశికిరణ్

## ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి: డా.రమేష్

**ఉప్పునుంతల, డిసెంబరు 14 ప్రభాతవార్త :** ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రి ఆవరణలో పరిశు భ్రత పాటించాలని ఆసుపత్రుల సమ్వయకర్త డా. రమేష్ చంద్ర సూచించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల 30 పడకల ఆసుపత్రిని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. త్వరలోనే ఆసుపత్రిలో ఆసుపత్రి థియేటర్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రి సిబ్బంది యూనిఫామ్ ధరించాలని ఆయన సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. తనిఖీ చేస్తున్న సమయంలో వైద్యాధికారి డా. బిక్కులాల్, డా. శివలీల, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, స్టాఫ్‌నర్సు వెంకటమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ పురేందర్, హోమియోపతి సిబ్బంది నజీర్ తదితరులు ఉన్నారు.



30 పడకల ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న డా. రమేష్ చంద్ర

**30 పడకల ఆసుపత్రిలో పిహెచ్‌సి సేవలు...**మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తూ రూ. 4 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు. ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అప్‌గ్రేడ్ చేస్తూ వైద్య విధాన పరిషత్ పరిధిలో పని చేస్తుందని, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని, ఎన్నికల సమయం ముందు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హడావిడితో ప్రారంభించారు. ప్రారంభం రోజు అధికారుల హంగామా, వైద్య సిబ్బందిని నియమించినట్లు ప్రలోభాలకు గురిచేసి ప్రారంభించారు. ప్రారంభం వరకే పరిమితమైన 30 పడకల ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సిబ్బందిచే సేవలందుతున్నాయి. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునుంతలలో నిర్మించిన 30 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలందించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు మొండి చేయి

**-ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ యువతులు**

**అచ్చంపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు మొండిచేయి చూపించి ఉద్యోగాల నోటిఫికేషన్లు ప్రకటించకపోవడంతో నిరుద్యోగులు నానా అవస్థలకు గురయ్యారని మైనార్టీ యువతులు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో మొర పెట్టుకున్నారు. నిరుద్యోగ మైనార్టీ యువతులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతులు ఎమ్మెల్యేతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడగానే 2లక్షల ఉద్యోగాలు సంవత్సరం తిరగక ముందే ఇస్తామని ప్రకటించడం ద్వారా ఎంతో మంది యువతీ, యువకులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్నో ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి అచ్చంపేట ప్రాంతంలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను గెలిపించేందుకు అండగా నిలిచి పెద్ద ఎత్తున నిరుద్యోగులందరు ఏకమై భారీ మెజార్టీతో గెలిపించు కున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారికి బాసటగా నిల్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉందుకు కదులుతామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే ఉద్యోగ కల్పనపై సమీక్ష సమావేశాలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శమీమ్, రేష్మా తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యువతులు

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

**దేవరకద్ర,డిసెంబరు 14 ప్రభాతవార్త:** లాల్‌కోటలో గురువారం అయ్యప్పస్వామి 18వ మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ బుక్క కిట్టు గురుస్వామి, పాండుగురుస్వామి ఆశిస్సులతో గోవర్ధన్‌చారి గురుస్వామి శిష్యుడు లాల్‌కోట కెంగూరి అంజన్న యాదవ్ 18వ పడి నారికేళి గురుస్వామి అధ్వర్యంలో ఈ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో అయ్యప్పస్వాములతో పాటు గ్రామస్థులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. ఈ పూజ కార్యక్రమానికి అయ్యప్పభక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. గ్రామ ప్రజలు కూడ అధికసంఖ్యలో హాజరయ్యారు. సాంప్రదాయరీతిలో జరిగిన ఈకార్యక్రమంలో శాస్త్రోక్తంగా పలుపూజలు నిర్వహించారు. స్వామివారిధర్మశాస్త్రను శోభాయమానంగా అలంకరించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తేనె, పంచామృతాభిషేకం, నెయ్యి, పాలు, టెంకాయనీళ్ళు, పెరుగు, చక్కెరలతో అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించారు. వివిధరకాల పూలతో స్వామి వారిని కొలిచారు. భక్తిపాటల మద్య ఈ పవిత్ర తతంగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు పలు పూజలు నిర్వహించి తన్మయం చెందారు. పూజ అనంతరం అయ్యప్పస్వాములకు భిక్ష(అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అయ్యప్పస్వాములతో పాటు వివిద గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు, భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.



అంజన్నయాదవ్ గురుస్వామికి మంగళస్నానం చేయిస్తున్న స్వాములు

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

**మల్దకల్ డిసెంబర్ 14, ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య నేతృత్వంలో వై. శ్రీనివాసారెడ్డి నాయకత్వంలో బిజ్వారం నుండి గద్వాలకు ప్రయాణించడానికి వీలుగా విద్యార్థులకు మహిళలకు మన నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొరకు బిజ్వారం నుండి గద్వాలకు బస్సు రోజుకు ఉదయం మూడు ట్రిప్పులు సాయంత్రం మూడు ట్రిప్పులు కోసం గద్వాల్ డిపో డిఎంని శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో డిపో డియం ని కలవడం జరిగింది. డిఎం సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతానికి బిజ్వారంకు ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి స్కూల్ పిల్లల పాసుల కొరకు తిరుగుతుంది. ఇంకొక రెండు బస్సు ట్రిప్పులు తిరగడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. ప్రస్తుతం గద్వాల్ డిపోలో బస్సుల కొరత ఉంది. ఈ కార్యక్రమంలో బిజ్వారం గ్రామ ప్రజలందరు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యేను సన్మానించిన సెర్ప్ ఉద్యోగులు



**వెల్దండ, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**ఇటీవల నిర్వహించిన శాసన సభ ఎన్నికల్లో గెలు పొంది ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో గురువారం వెల్దండ సెర్ప్ ఉద్యోగులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాం క్షలు తెలిపారు. సన్మానించిన వారిలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు భారతమ్మ, ఎపీఎం రాములునాయక్, శ్రీనివాస్, సీసీలు గెల్వమ్మ, రాములయ్య, సునిల్‌కుమార్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రవి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



**బిజినపల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** బిజినపల్లికి చెందిన నాయిని నరిసంహ (58) మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని జిల్లా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్, ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో గంగనమోని రాములు, ఎన్. నరేందర్‌గౌడ్, ఎండి అజీమ్, పులి మల్లేష్, వెంకటరమణగౌడ్, అనిల్‌కుమార్‌గౌడ్, గంగనమోని మధు, సుధాకర్‌చారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఎన్ఆర్...



**కల్వకుర్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 9న ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకొని గురు వారం అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం వరప్రసాద్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నూతనంగా ఎన్నికైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం వరప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## లేడీస్‌కార్నర్ ప్రారంభించిన ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,డిసెంబరు 14 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం బీజేపి నియోజకవర్గ నాయకుడు కొండ ప్రశాంత్‌రెడ్డి యంకే లేడీస్ కార్నర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారి ప్రాణేశ్చారి అధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో కూడ ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**బిజినపల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** బిజినపల్లికి చెందిన నాయిని నర్సింహ, గొల్ల బాలమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబాలను రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లికంటి మహేష్‌రెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో చేరాలి..



**పాన్‌గల్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** బడి ఈడు పిల్లలు పనులకు వెళ్లకుండా బడిలో చేరాలని సిఆర్పి గోవింద నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నారం. తండా లో బడి బయట పిల్లల పై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బడి మా మానేయడానికి గల కారణాలను తండ్రి తండ్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యకున్న ప్రాముఖ్యత పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను పనులకు పంపకుండా బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు రమాదేవి భార్గవి పాల్గొన్నారు.

## రైతులకు సాగునీటిని విడుదల చేయండి

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ద్వారా రబి సీజన్‌లో నారాయణపేట నియోజకవర్గంలో రైతులకు సాగునీటి విడుదలను కోరుతూ డా. చిట్టెం పర్ణికరెడ్డి గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ కలిశారు. ఎమ్మెల్యే కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేసుకుంటున్న రైతుల కష్టాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈఎన్‌సి (ఇంజనీరింగ్ ఇన్ చీఫ్) సానుకూలంగా స్పందించి రైతులకు సాగునీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కార్ ఢీకొన్ని వ్యక్తి మృతి...

**కొత్తకోట,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** నేషనల్ హై పక్కన ఉన్న దాభలో భోజనం చేసి రోడ్ దాటుతుండగా వేగంగా వస్తున్న కార్ ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన గురువారం నాటేల్లి దగ్గర జరిగింది.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హిందూపురం నుండి హైదరాబాద్ కు ఇస్మాయిల్ లారీలో గడ్డి విత్తనాల లోడ్ వెళ్తుండగా కొత్తకోట మండలం నాటేల్లి గ్రామ 44వ జతీయ రహదారి సమీపంలో ఉన్న దాభలో భోజనం చేయదానికి లారీ ని అవతల వైపు నిలిపి రోడ్ దాటే క్రమంలో జడ్చర్ల నుండి కర్నూలు వెళ్తున్న కార్ డ్రైవర్ అతివేగంగా నడుపుతూ రోడ్ దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టడంతో ఇస్మాయిల్ కు బలమైన గాయాలు అయ్యాయి.స్థానికుల సాయంతో 108 లో వనపర్తి జిల్లా దవాఖానకు తరలించగా అక్కడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని అల్లుడు మాక్బుల్ భాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప ఇరుముడి..

**బిజినేపల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** పాలెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్య ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనామావళి జరిపారు. పద్దునెట్టాంబడి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హారతులను అందించారు. గురుస్వాముల మంత్రోచ్చరణ మధ్య అయ్యప్ప స్వాములు తమ ఇరుముడి కార్యక్రమాలు నిర్వహించారు. జీవుని ఆత్మ, పరమాత్మలను అనుసంధానం చేయడమే ఇరుముడిలోని ఆంతర్యం అని పండితులు వివరించారు. కార్యక్రమంలో గురుస్వాములు, గుబ్బరవి, కుమ్మరి శ్రీను, ప్రవీణ్, నరెందర్ తదితరులు పాల్గొన్నారు.



## రెడీమేడ్ క్లాత్‌స్టోర్‌ను ప్రారంభించిన జడ్పీటిసి

**అడ్డాకుల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన జహంగీర్ గోరి షాపింగ్ కాంప్లెక్స్‌లో జెపి కలెక్షన్స్ రెడీమేడ్ అండ్ క్లాత్‌స్టోర్ మెన్స్ అండ్ కిడ్స్‌వేర్ షాప్‌ను అడ్డాకుల మండల జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ మణిదీప్, మండల రైతుబంధు అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజాగోరి, ఎంపిటిసి రంగన్నగౌడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మూర్తి, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, డి. శ్రీనివాస్ యాదవ్, ఎలుసరి బాలరాజు, బొడ్డు రమేష్, మహేష్ యాదవ్, నరెందర్, టి. కృష్ణయ్య యాదవ్, లతీఫ్ పాషా, వెంకటేష్, కిన్నెర దానియేలు, లక్ష్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### సభాపతిగా గడ్డం ప్రసాద్ బాధ్యతలు చేపట్టిన
## సందర్భంగా కేక్ కటింగ్ చేసిన జెడ్పి ఛైర్‌పర్సన్ సరితమ్మ

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 14 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ ఆధ్వర్యంలో దళిత ఉపకులాల ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకుడు గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు, మాలమహానాడు శ్రీను, ఇషాక్, ఎల్లప్ప, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, జమ్మిచేడు ఆనంద్, మహిమూద్, శ్రీనివాస్ గౌడ్, కొత్త గణేష్, ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్, ఇమ్మానేయిల్, మాచర్ల లక్ష్మణ్, సి.వై అనిల్, బంగి నవీన్, జమల్, ప్రకాష్, కృష్ణా మూర్తి, మోహన్ యాదవ్, తిమ్మప్ప తదితరులు ఉన్నారు.



## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోండి

### మండల అధికారులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాలానగర్,డిసెంబరు 14 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో అక్రమంగా వెలసిన వెంచర్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడిగుట్ట శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు లిచతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో 118సర్వే నంబర్లు 18 ఎకరాల భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లుగా విక్రయించడం జరుగుతుందన్నారు. ఇదే వెంచర్‌లో గతంలో ప్రభుత్వం స్మశాన వాటికను నిర్మించడం జరిగిందని, కానీ వెంచర్ నిర్వాహకులు తమ వెంచర్ ఏర్పాటుకు అడ్డంకిగా ఉందన్న ఉద్దేశంతో నామరూపాలు లేకుండా తొలగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు మండల ఉప తహసిల్దార్ దేవేందర్, అలాగే ఏఎస్సై తదితర అధికారులకు లిచతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.



### జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతంగానికి యాసంగి పంటకు
## సాగునీరు విడుదల చెయ్యాలని కలెక్టర్‌కు వినతి

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 14 ప్రభాతవార్త :** జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతంగానికి యాసంగి పంటకు సాగునీరు విడుదల చేయుట గురించి లేదా కాపాడే ప్రకటించుట గురించి యాసంగి పంట సాగు కొరకు జూరాల ప్రాజెక్టు నీళ్లు విడుదల చేస్తారో లేదో అని రైతులకు ఏనాటి వరకు స్పష్టత ఇవ్వలేదు వరి నారు మా నారుమడులు తూకాలు పోసుకుంటున్నారు. రైతులకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కుడి కాలువ క్రింద ఆయకట్టు 35 వేల ఎకరాలు భూమిపైగా సాగవుతుంది సాగునీరు యాసంగి పంటకు విడుదల చేయపోతే రైతాంగానికి బ్రతుకుతేరువు లేదు సాగునీరును యాసంగి పంటకు విడుదల చేయకపోతే ప్రభుత్వము వారు క్రాప్ హాలీడే ప్రకటించి రైతాంగానికి ఎకరాకు 25000 నష్టపరిహారం చెల్లించాలి. ప్రస్తుతం 2023 సంవత్సరం వర్షాలు లేక వర్షాధారం మెట్ట పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారు ఏ రైతులకు కూడా ఎకరాకు 25వేల నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతాంగ సమితి డిమాండ్ చేస్తుంది పాల్గొన్న సభ్యులు జి గోపాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రైతాంగ సమితి కాజా మహిముద్దీన్ జిల్లా అధ్యక్షుడు రైతన్న సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కే సత్యరెడ్డి రైతులు మల్లికార్జున్ భాస్కర్ రెడ్డి పాండు పాల్గొన్నారు.



# అన్ని పిటిషన్లను పరిష్కరించాలి.. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు..!

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల కారణంగా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల రెవెన్యూ అంశాలకు సంబంధించిన పిటిషన్లను పరష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని తన చాంబర్ నుండి తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అక్రమంగా రవాణా చేసే ఇసుకకు సంబంధించి పెనాల్టీల బకాయిలన్నింటిని తక్షణమే డిడిలు చెల్లించాలని ఆదేశించారు. అక్రమ ఇసుక డంపులను గుర్తించి స్వాధీనం చేసుకోవడమే కాకుండా స్వాధీనం చేసుకున్న ఇసుకను ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా ప్రతిపాదనలు పంపించాలన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఇదివరకులాగే తహసిల్దారులు, పోలీస్ తదితర అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేసి అక్రమ రవానా జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఫిల్టర్ ఇసుక అరికట్టాలన్నారు. పట్టాదారులు ఇసుక సరఫరా చేసే వారితో ఇసుక తవ్వకానికి ఒప్పందం చేసుకోకూడదని, ఒకవేళ ఎక్కడైనా ఇసుక ఉన్నట్లయితే ప్రభుత్వ ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఇసుక తవ్వకునేందుకు అనుమతికై ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని, ముఖ్యంగా ఎక్కువ రోజులు పెండింగ్‌లో ఉన్న వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వివిధ రకాల ధృవపత్రాల జారీకి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి ద్వారా వచ్చిన 47 పిటిషన్లు తక్షణం పరిష్కరించాలని, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతివారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నందున అక్కడి నుండి పిటిషన్లు వచ్చే అవకాశం ఉన్నందున వీటిపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. భూములకు సంబంధించి తహసిల్దార్‌లకు వచ్చే సర్వే, విచారణ వంటి అవసరమున్న వాటిని అత్యంత ప్రాధాన్యం ఇచ్చి క్లియర్ చేయాలని తెలిపారు. ధరణి దరఖాస్తులు, ఈ ఆఫీసులో ఉన్న పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని, అదేవిధంగా కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన వివరాలు పంపాలన్నారు. మండలాలలో వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఆర్డీఓ అనిల్‌కుమార్, సర్వే ల్యాండ్ రికార్డులు, ఏడి కిషన్‌రావు, ఏడి విజయకుమార్, గృహ నిర్మాణశాఖ ఈఈ వైద్యం భాస్కర్, అన్ని మండలాల తహసిల్దార్‌లు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

# పర్యవేక్షణ నిరంతరం జరగాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

మండలాలకు సంబంధించిన ప్రధానపాధ్యాయులు మధ్యాహ్నం మహబూబ్‌నగర్ అర్బన్, గ్రామీణ మండలం దేవరకద్ర, కౌకుంట్ల, భూత్పూర్ మంలాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎఫ్‌ఎల్‌ఎన్ ఉన్నతిలా అమల తీరు కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ ఫేషియల్ అటెండెన్స్, బడి బయటి పిల్లల సర్వేసైన్స్ ఫెయిర్ నిర్వహణ తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణ మొదలగు అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు మండల నోడల్ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల అన్ని తమ పరిధిలోని అన్ని పాఠశాలలను సందర్శించి పకడ్బందీగా మానిటరింగ్ నిర్వహించాలని దీనిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించాలని పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగ్గా అమలు చేయాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని తద్వారా పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రతి ప్రధానోపాధ్యాయుడు కృషి చేయవలెనని సూచించారు. మూడో శనివారం నిర్వహించనున్న తల్లిదండ్రుల సమావేశంకు ప్రత్యేకగా చొరవ తీసుకుని తరగతి ఉపాధ్యాయులచే ఆయా తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సంప్రదించి సమావేశ నిర్వహణను తెలిపి పెద్దమొత్తంలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంఓ బాలుయాదవ్ బైకాని , ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ గోవర్ధన్‌గౌడ్, ఆయా మండలాల, మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



హాజరైన ఉపాధ్యాయులు, అధికారులు

## భూత్పూర్ వద్ద రెండు బైకులు ఢీ : ఒకరి మృతి : ఇరువురికి తీవ్రగాయాలు

**భూత్పూర్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇరువురికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం మధ్యాహ్నం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయం ఎదుట మహబూబ్‌నగర్ రోడ్‌పై జరిగింది. సంఘటనా వివరాల్లోకి వెళితే భూత్పూర్ పట్టణ బీసీ కాలనీకి చెందిన సురేష్ అలియాస్ సూరి(25)తన భార్యను బైక్‌పై కూర్చోబెట్టుకుని వెళ్తుండగా ఎదురుగా ఇరువురు వ్యక్తులతో వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది.దీంతో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా ఎంపీడీఓ మున్ని పోలీసులకు,108అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి క్షతగాత్రుల్ని మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.గాయాలైనవారు ఇటుక బట్టీ పనులు చేసే గద్వాల జిల్లా ఐజ మండలం టీటీ దొడ్డికి చెందిన జయన్న,ప్రకాష్‌లుగా గుర్తించారు.కాగా మృతుడి భార్య స్వల్ప గాయాలతో బయట పడ్డారు,ఈమె రెండు నెలల బాలింత అని తెలిసింది.ఇటీవల ఓ కుమారుడికి జన్మనిచ్చిందని తెలిసింది.పసిబాలుని ఇంటివద్ద తన అత్త కమలమ్మ(మృతుడి తల్లి) వద్దే ఉంచి బైక్‌పై మహబూబ్‌నగర్‌కు వెళ్తున్నట్లు తెలిసింది.మృతుడు సురేష్ అలియాస్ సూరి ఆర్టీఓ రాంచందర్ నాయక్ సోదరుని కుమారుడని తెలిసింది.సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.



తీవ్రగాయాల పాలైన గద్వాల జిల్లా వాసులు జయన్న,ప్రకాష్



బైక్ ప్రమాదంలో మృతిచెందిన సురేష్ అలియాస్ సూరి

# పాలెం గ్రామానికి పునర్ వైభవం తీసుకొస్తా..

### పాలెం వెంకన్న ఆలయంలో పూజలు..అయ్యప్ప ఇరుముడిలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బిజినపల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** ప్రపంచ పటంలో గుర్తింపు పొందిన పాలెం గ్రామానికి తిరిగి పునర్ వైభవం తీసుకొస్తానని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటిసారి పాలెం గ్రామానికి బుధవారం ఎమ్మెల్యే రావడంతో ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలివేలు మంగమ్మ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలో పాల్గొని అర్చకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు బాలస్వామి, సురెందర్, కురుమయ్య ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి పూలమాల, శాలువాలతో సన్మానించారు. పాలెం గ్రామం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలెం గ్రామంపేరు చెబితే గుడి బడి పేర్లు వినబడతాయని ఇక్కడ చదువుకున్న ఎంతో మంది పూర్వ విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం అభినందనీయమన్నారు. త్వరలోనే గ్రామంలో పర్యటించి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ రాములు,రామకృష్ణ, పరశురాములు, శేఖర్, జయకృష్ణ, యాదగిరి, శ్రీనివాసులు, ఆర్మీ వెంకట్, శివనాగులు, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న పాలెం గ్రామస్తులు

## రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ టోర్నమెంట్స్

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ 67వ రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉమ్మడి 10 జిల్లాల నుండి బాల బాలికలు పోటీలో పాల్గొనడం జరిగింది. నేటితో ముగిసిన లీగ్ పోటీలు రేపు అసలైన పోటీలు ఉంటాయని నారాయణపేట జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ నర్సిములు తెలిపారు. అనంతరం అండర్ 14 జాతీయ వాలీబాల్ పోటీలలో పాల్గొనే రాష్ట్రజట్టును ఎన్నుకోవడం జరుగుతుందని దానికోసం బాల బాలికల కోసం ప్రత్యేక అబ్జర్వర్లు రావడం జరిగింది. వారి ప్రతి మ్యాచ్ తిలకించి మంచి ప్రదర్శన చేసిన వారిని స్టేట్ టీం ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నవీరయ్య, మహబూబ్‌నగర్, నారాయణపేట ఎస్‌జిఎఫ్ సెక్రెటరీలు రమేష్‌బాబు, నర్సింలు, పేట టిఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్ పిడి, పీఈటీలు రత్నయ్య, బాలరాజు, వెంకటప్ప, వెంకటేష్, సాయినాథ్, శ్రీధర్, వేణుగోపాల్, ఈశ్వర్, రామకృష్ణ, ఊసురవి, అనంతసేన, పర్వీన్, కృష్ణవేణి, రాజేశ్వరి, పరంజ్యోతిలు పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి

**అడ్డాకుల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన ఇద్దరు లబ్దిదారులు వి. ఆంజనేయులు రూ. 60 వేలు, జాంగీర్‌బి, రూ. 58 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి,మండల కో ఆప్షన్ ఖాజాగోరి, ఎంపిటిసి రంగన్నగౌడ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నరెందర్, శ్రీరాములు, జహంగీర్ గోరి, లతీఫ్‌పాషా, దానియేలు, మన్యం, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**అడ్డాకుల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన బాల రామచంద్రయ్య గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం స్థానిక నాయకులతో సమాచారం తెలుసుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో వంగూరు బుడ్డన్న యాదవ్, బుచ్చన్న, పిల్లి సత్యన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేపథ్యంలో రాజకీయాల్లోకి వచ్చా..

### అసెంబ్లీలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ ఏర్పడ్డాక దళితులకు ఉన్నత పదవులు దక్కాలని కోరుకున్న లక్షలాది మందిలో తాను ఒకడినని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గతంలో వేరు వేరు కారణాల దృష్ట్యా తన కోరిక నెరవేరలేదని, కాని నేడు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వల్ల ఆ కల నెరవేరిందని అన్నారు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించడం చాలా శుభసందర్భమని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుక డంపులు సీజ్..

### ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదేశాలతో కదిలి యంత్రాంగం

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే జనుం పల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో పోలీస్ రెవెన్యూ యంత్రాంగం ఎట్టకేలకు కదిలింది. ఇసుక అక్రమ రవాణా ఎక్కడ జరుగుతున్నా కూడా ఫోటోలు విడియోలు వాట్సాప్ గ్రూపులో పంపించాలని తనకు కూడా సమాచారం అందించాలని చెప్పారు. ఈ మేరకు రాజాపూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఇసుక డంపులను పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన డంపులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇసుక మాఫియాపై ప్రభుత్వ చర్యలతో సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన..

**బిజినేపల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని లింగమయ్య కాలనీలో వేస్తున్న సిసి రోడ్డు పనులను ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు మంగివిజయ్ పరిశీలించారు. కాలనీలో వేస్తున్న సిసి రోడ్డు పనులను నాణ్యతగా వేయాలని ఏ ఒక్కచోట లోటుపాట్లు లేకుండా చూడాలని పిఆర్ ఏఈ బసవలింగానికి సూచించారు. గతంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక కాలనీ వాసులు ఎంతగానో ఇక్కట్లకు గురైనట్లు చెప్పారు. పనులు పూర్తి కావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. వీరి వెంట కాలనీవాసులు గంగనమోని కురుమయ్య, రాములు తదితరులు ఉన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**పాన్‌గల్,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో శుక్రవారం కేఎంఆర్ ఆరెంజ్ ఐ క్లినిక్ వనపర్తి మెడివిజన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నాట్లు నిర్వాహకులు తెలిపారు. కంటి వైద్య శిబిరంలో కంటిలో శుక్లం ( పువ్వు పొర) ఉన్నవారికి మేడ్ విజన్ హాస్పిటల్ లో అతి తక్కువ ధరలో రెటినా ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా కట్టి చూపు మందగించిన వారికి అతి తక్కువ ధరలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని గ్రామస్తులు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.

### జిల్లా భూమి కొలతల
## రికార్డ్ అధికారిగా (సర్వేయర్).శ్రీరామ్

**వనపర్తి ,డిసెంబర్ 14,ప్రభాతవార్త :** జిల్లా భూమి కొలతల రికార్డ్ అధికారిగా (సర్వేయర్ )శ్రీరామ్ గురువారం అదనపు బాధ్యతలు చేపట్టారు.గతంలో పని చేసిన జిల్లా సర్వే అధికారి రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు. ఆయన సెలవులో ఉండటం వల్ల ఆ స్థానంలో శ్రీరామ్ జిల్లా సర్వేయర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా భూమి కొలతల రికార్డ్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ కలెక్టర్,అదనపు కలెక్టర్ సూచనలు పాటిస్తూ జిల్లాలో ఎలాంటి సర్వే సమస్యలు లేకుండా చూస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సర్వే కార్యాలయ సిబ్బంది పూల బొకేతే శ్రీరామ్ కు అభినందనలు తెలిపారు.



## కావలి ఆంజనేయులును పరామర్శించిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్థీవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మక్తల్‌కు చెందిన కావలి ఆంజనేయులును మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూయించు కోవాలని ఎలాంటి సమస్య వచ్చిన తనను నేరుగా సంప్రదించా లని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అం దించాలని వైద్యులను ఆదేశించారు.



## నూతన మంత్రులకు శుభాకాంక్షలు..

### అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్

**ఇటిక్యాల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం వారికి కేటాయించిన ఛాంబర్లలో నూతన మంత్రులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహలు మంత్రులుగా పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వారి చాంబర్లలో కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

### నూతన ట్రాక్టరును
## ప్రారంబించిన కాంగ్రెస్ తిరుపతయ్య

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 14 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలో జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కేటి దొడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రైతు తిరుపతి తెచ్చుకున్న నూతన ట్రాక్టరును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య ప్రారంభించారు. వీరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వాకిటి సంజీవులు, సింగిల్ విండో డైరెక్టర్ సురేష్, గుంతబాయి శ్రీను, విష్ణు చిత్తుడు, ధరూర్ బోయ శ్రీను, శ్రీనాథ్ రెడ్డి, జంగిలప్ప, సిద్దన్ గౌడ్, సద్దల వీరన్న, నక్క నరిసింహులు తదితరులు ఉన్నారు.



